కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శుక్రవారం 13 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 161, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## సీజేఐ చంద్రచూడ్ నివాసంలో వినాయక పూజ

**ప్రధాని మోడీ హాజరు కావడంపై విమర్శలు**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నివాసంలో జరిగిన వినాయక పూజలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. సిజెఐ ఇంటికి వెళ్లిన ప్రధాని మోడీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తులు ..మిగతా 2లో



2

## రాజకీయ సంక్షోభం వేళ.. బంగ్లాకు రష్యా హెచ్చరిక

# కౌశిక్ రెడ్డి.. గాంధీల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లు



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వ్యవహారం రాజకీయంగా రచ్చకు దారితీసింది. నగరంలోని మాదాపూర్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి అరికపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లారు. దీంతో అక్కడ రచ్చరచ్చ జరిగింది. కౌశిక్ ఇంట్లోకి వెళ్లేందుకు అనుమతివ్వాలంటూ గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులను తోసుకొని లోపలకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై కోడిగుడ్లు, టమాటాలు విసిరినట్టుగా తెలుస్తోంది. ఆయన ఇంటి అద్దాలు కూడా పగిలినట్టుగా సమాచారం. ఊహించని పరిణామంతో అక్కడ బీతావాహ పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో నియంత్రించడం పోలీసులకు కూడా కాస్త కష్టంగా మారింది. అయినప్పటికీ పోలీసులు అరికపూడి గాంధీని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఇంటికి తరలించారు. పాడి కౌశిక్ రెడ్డి తన ఇంటికి వస్తానని రాలేదు కాబట్టే తాను ఆయన ఇంటికి వెళ్లానని గాంధీ అన్నారు. నా ఇంటికి నువ్వు రాలేకపోయావ్.. నేనే మీ ఇంటికి వచ్చా. కౌశిక్ రెడ్డి ఒక బ్రోకర్. కౌశిక్ రెడ్డి వచ్చాక బీఆర్ఎస్ నాశనమైంది. అతడి వల్లే పార్టీ ఓడిపోయిందని అన్నారు. తన ఇంటిపై ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. గాంధీ తన రౌడీలను తీసుకొని నా ఇంటి మీదకు వచ్చాడు. నాపై హత్యాయత్నం చేశారు. పోలీసులే దగ్గరుండి దాడి చేయించారు. ఈ చర్యకు కచ్చితంగా ప్రతిచర్య ఉంటుంది. రేపు ఏం జరుగుతుందో ..మిగతా 2లో

**ఇద్దరి ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు**

**తన ఇంటికి వస్తానని రానందుకు గాంధీ విమర్శలు**

**అనుచరులతో కలసి నేరుగా పాడి ఇంటికి గాంధీ**

**ఇరువర్గాల మొహరింపుతో ఉద్రిక్తత**

## సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్**

2



## నింగికేగిన మరో రాజకీయ ధృవతార

**సీపీఎం దిగ్గజనేత సీతారాం ఏచూరి కన్నుమూత**

**ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో కన్నుమూత**

**సంతాపం ప్రకటించిన సీపీఎం పొలిట్ బ్యూరో**

**పలువురు ప్రముఖుల సంతాపం**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): మాటల్లో మెతకదనం..భావంలో తీవ్రత..మృదు స్వభావం ఆయన సొంతం. మెతకగా ఉన్నట్లు కనిపిం చినా...దేశం కోసం పాటుపడే ఆయన అతురత చురకత్తిలా ఉండేది. సమస్య ఎక్కడ ఉన్నా పరుగె త్తే ప్రవాహం ఆయన నైజం. చిన్న వయసులోనే రాజకీయాల్లో ఆరితేరారు. వామపక్ష భావజాలం అనుణువణువూ నింపుకున్న ఏచూరి.. నిరంతరం భారత ఆర్థిక అభివృద్ధి కోసం తపిం చేవారు. ఆయనే సీతారం ఏచూరి. ఇంతటి మహోన్నతుడు భారత రాజకీయాల్లో తనకంటూ ఓ చరిత్ర లిఖించుకున్నారు. అత్యతం పిన్నవయసు లోనే దేశంలో అత్యున్నత స్థానానికి ఎదిగిన తెలుగు బిడ్డ. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు తుది శ్వాస విడిచారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన ..మిగతా 2లో

## సీతారాం ఏచూరికి అంత్యక్రియలు లేవు

**భౌతిక కాయం ఎయిమ్స్‌కు అప్పగించనున్న కుటుంబ సభ్యులు**

2

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ఢిల్లీ జర్నలిస్టులతో సీఎం రేవంత్ రెడ్డి**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు ..మిగతా 2లో

# వరద బురద శుభ్రంలో ఫైరింజన్ల ఉపయోగం భేష్

**ఇది అద్భుతమైన ఆలోచన**

**ఆరోగ్య సంరక్షణ చర్యలు బాగున్నాయి**

**కేంద్ర వైద్య బృందం సంతృప్తి**

**వ్యాధులు ప్రబలకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి**

**వైద్య ఆరోగ్య శాఖాధికారులతో ముగిసిన కేంద్ర బృందం భేటీ**



అమరావతి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): వరద ముంపు ప్రాంతాల్లో వీధులు, కాలనీలు, ఇళ్లలో వచ్చిపడ్డ బురదను శుభ్రం చేయడానికి ÷రిరజన్లు ఉపయోగించాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి రావడం అద్భుతమని కేంద్ర వైద్య బృందం ప్రశంసించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం పంపిన వైద్య బృందం పర్యటిస్తోంది. కేంద్ర ప్రభుత్వంలో వివిధ వైద్య ఆరోగ్య విభాగాల్లో నిష్ణాతులైన ఆరు మంది ప్రత్యేక వైద్యుల బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించింది. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం వ్యాధులు ప్రబలకుండా చేపడుతున్న చర్యలు, హెల్త్ వర్కర్ల ఆరోగ్య సంరక్షణకు, ప్రజారోగ్య పరిరక్షణకు అవలంభిస్తున్న పద్దతులను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. అనంతరం సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ..మిగతా 2లో

## తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

**ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారు**

**కేసీఆర్‌కు నీకు తేడా లేదని రుజువయ్యింది**

**సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్**



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహంచడంలో రేవంత్ రెడ్డి భయపడు తున్నారని కాంగ్రెస్ ప్రజా పాలనపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సమాజానికి జవాబు చెప్పాలన్నారు. కేసీఆర్... రేవంత్ రెడ్డి సేమ్ టు సేమ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17పై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చటం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయటానికే హైడ్రా పేరుతో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన దినోత్సవం కాదని... విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. రైతులను నడ్డి విరచటమే కాంగ్రెస్ ప్రజ పాలన అంటూ వ్యాఖ్యలు ..మిగతా 2లో

# ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు

**చిన్నతరహా పరిశ్రమలపై సీఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): ఏపీలో ఆహారశుద్ధి యూనిట్‌ల ఏర్పాటుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. రైతులను ప్రోత్సహించేలా వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. సచివాలయంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ, ఆహారశుద్ధి పరిశ్రమలపై ముఖ్యమంత్రి సమిక్ష నిర్వహించారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి చేయూత ఇస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన పూర్తి సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. భూములు ..మిగతా 2లో



2

## విపక్షానికే పీఏసీ చైర్మన్ పదవి

**ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య**

## 17న ప్రజాపాలన దినోత్సవం

**పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఆవిష్కరించనున్న సీఎం**

**ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ శాంతికుమారి**



2



## సీఎం చంద్రబాబుతో కేంద్ర బృందం భేటీ

అమరావతి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): ఏపీలో వరద నష్టం అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందం సచివాలయానికి చేరుకుని సీఎం చంద్రబాబుతో భేటీ అయింది. రెండ్రోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించింది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని వరద ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించింది. వరద నష్టంపై చేపడుతోన్న ..మిగతా 2లో



## సీఎం చంద్రబాబుతో ఉత్తమ్ దంపతుల భేటీ

అమరావతి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి, ఎమ్మెల్యే పద్మావతి గురువారం అమరావతిలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినాయకుడి విగ్రహాన్ని బహుకరించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో తెలంగాణ రాష్ట్ర మంత్రి ..మిగతా 2లో

# కౌశిక్ రెడ్డి.. గాంధీల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లు

మొదటి పేజీ తరువాయి...

మీరు చూస్తారు. రేపు కచ్చితంగా అరికపూడి గాంధీ ఇంటికి వెళ్లి తీరుతా' అని అన్నారు.దాడి ఘటనకు ముందు కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూఅరికపూడి గాంధీపై మండిపడ్డారు. 'బ్రోకర్‌వి నువ్వా నేనా.. టీడీపీలో గెలిచి బాబును మోసం చేశావు.. బీఆర్‌ఎస్‌లో గెలిచి కేసీఆర్‌ను మోసం చేశావు' అని నిందించారు. 'మిస్టర్ గాంధీ గుర్తు పెట్టుకో.. సీఎం అవుతానని చెప్పుకున్న ఈటెలను బొంద పెట్టిన మగాణ్ణి నేను.. తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డను అంటూ హెచ్చరికలు జారీ చేశారు. 'ఎక్కడ నుంచో వచ్చి నాకు సవాల్ చేస్తే ఊరుకుంటానా?' అంటూ కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. రేపు ఉదయం 11గంటలకు మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుని నాయకత్వంలో గాంధీ ఇంటికి వెళతామని కౌశిక్ రెడ్డి తెలిపారు. జిల్లా బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు అంతా రావాలని పిలుపునిస్తున్నానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అనుమతితో చెబుతున్నానన్నారు. 'నీకు నాకు ఏమైనా తగాదాలు ఉన్నాయా? నీకు నాకు ఏం పంచాయితీ? బీఆర్‌ఎస్ బి ఫామ్ మీద గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లడానికి సిగ్గు అనిపించడం లేదా?' అని ప్రశ్నించారు. మగాడివి ఐతే రాజీనామా చేసి మళ్లీ గెలువాలంటూ కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. అక్కడే మీ బలం, మా బలం ఏంటో తేల్చుకుందామన్నారు. అప్పుడు మొనగాడివి అని ఒప్పుకుంటానని కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్‌లో ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలంటూ పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. గాంధీ ఇంటికి బయలుదేరుతా అనగానే తన ఇంటి చుట్టూ కంచెలు వేశారని కౌశిక్ రెడ్డి విమర్శించారు. తనను ముందస్తుగా అరెస్ట్ చేశారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తాను కూడా గాంధీకి సహచర ఎమ్మెల్యేనేనని అన్నారు. ఇద్దరం ఒకే పార్టీలో ఉంటే ఇద్దరం కలిసి బీఆర్‌ఎస్ భవన్‌కు వెళతామన్నానని.. దానికి గాంధీ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ మారనప్పుడు బీఆర్‌ఎస్ పార్టీ జెండా పెట్టుకోవడానికి ఎందుకు అభ్యంతరం అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది మీరే కదా? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు మీకెందుకు అంత భయం అవుతుందని నిలదీశారు. ఎప్పుడూ కేసీఆర్ వ్యక్తిగతగా ఏ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పలేదని అలా నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు. మరోవైపు అరికెపూడి గాంధీపై కూడా కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని సవాల్ చేశారు. లేకుంటే తానే గాంధీ ఇంటికి వెళ్లి గులాబీ జెండా ఆయన ఇంటిపై ఎగరేసి వస్తానని అన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెడతానంటూ సవాల్ చేశారు. సవాల్ నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేశారు.పోలీసులు ఆయన్ని బయటకు రాకుండా కట్టడి



చేస్తున్నారు. మరోవైపు కౌశిక్ రెడ్డి కామెంట్స్‌పై కాంగ్రెస్ మహిళా నేతలు ఫైర్ అయ్యారు. ఆయన చేసిన చీరా గాజుల విమర్శలపై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు బీఆర్‌ఎస్ పుట్టుకే ఫిరాయింపులతో మొదలైందని అన్నారు. మహిళలను కించపరిచేలా కౌశిక్ రెడ్డి చేసిన కామెంట్స్‌ను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకొని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇలాంటి మాటలు పదే పదే మాట్లాడితే మాత్రం కౌశిక్ రెడ్డికి కచ్చితంగా చెప్పుతో బుద్ధి చెబుతామన్నారు. ఆయన మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. మరోవైపు అరికెపూడి గాంధీ నివాసం వద్ద కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అరికెపూడి గాంధీ సైతం కౌశిక్ రెడ్డికి రివర్స్ సవాల్ విసిరారు. '11 గంటలకు వస్తా అన్నావు.. రాకుంటే నేను నీ ఇంటికి 12 గంటలకు వస్తా.. నీ దమ్ము ఏంటో మా దమ్ము ఏంటో తేల్చుకుందాం' అని అరెకపూడి గాంధీ ఛాలెంజ్ చేశారు. దీంతో ఇరువురి ఇంటి వద్దా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే తన ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు ఏమీ అవసరం లేదని అరికెపూడి గాంధీ అంటున్నారు.

## నార్సింగ్ పోలీస్ స్టేషన్ నుండి బయటకు వచ్చిన ఎమ్మెల్యే గాంధీ

నార్సింగ్ పోలీస్ స్టేషన్ నుండి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బయటకొచ్చారు. పోలీసులు ఆయనను అరెస్టు చేసి 5 గంటలు స్టేషన్ లోనే ఉంచారు. అతనికి 35 (3) BNS యాక్ట్ ప్రకారం నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులు తీసుకుని ఎమ్మెల్యే గాంధీ బయటకు వచ్చారు. ఆంధ్రా, తెలంగాణ అని కౌశిక్ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొడుతున్నాడు.. కౌశిక్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. తాము కూడా కౌశిక్ పై కంప్లైంట్ ఇచ్చామని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డిని వెంటనే పార్టీ సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ డిమాండ్ చేశారు. తన వ్యక్తి గత వాఖ్యలు చేశాడా.. పార్టీ వాఖ్యలా చెప్పాలని అన్నారు. పార్టీ వాఖ్యలు అయితే, పార్టీ నాయకులు కేసీఆర్ చర్యలు సమాధానం చెప్పాలని కోరారు. రెండు రాష్ట్రాల మధ్య విద్వేషాన్ని రెచ్చ గొట్టే విధంగా కౌశిక్ రెడ్డి మాట్లాడారు.. తనను ఐదు గంటల పాటు అరెస్ట్ చేసి నిర్బంధించారు. తమ శ్రేణుల మీద దాడులు చేసారని తెలిపారు. మరోవైపు.. పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, బీఆర్‌ఎస్లో రాజకీయ సందిగ్ధత కనిపిస్తుందన్నారు. ఓ వైపు కేటీఆర్, హరీష్ లు కొట్లాడుతున్నారు.. పాడి కౌశిక్ రెడ్డిని బీఆర్‌ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పదేండ్లు అరికెపుడి గాంధీ బీఆర్‌ఎస్ లోనే ఉన్నాడు, అప్పుడు ఎందుకు అనలేదని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందించాలి.. లేదంటే కేసీఆర్ కౌశిక్ రెడ్డితో మాట్లాడించాడు అనుకుంటారని అద్దంకి దయాకర్ తెలిపారు. సెంటిమెంట్‌ను వాడుకొని పబ్బం గడుపుకున్న వాళ్ళను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని అన్నారు. BNS 11 సెక్షన్ల కింద అరికెపూడి గాంధీపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి కేసును సుమోటోగా సైబరాబాద్ పోలీసులు సేకరించారు. ఏ1 అరికెపూడి గాంధీతో పాటు 15 మంది గాంధీ అనుచరులు తదితరులపై కేసు నమోదు చేశారు. గచ్చిబౌలి ఎస్సై మహేష్ కుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. సెక్షన్లు 189, 191(2), 191(3), 61, 132, 329, 333, 324(4), 324(5), 351(2) కింద కేసు నమోదు చేశారు.

## సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

### హరీశ్‌రావు సహా బీఆర్‌ఎస్ నేతల అరెస్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకున్నది. సీపీ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని రెండు వేర్వేరు వాహనాల్లో తరలిస్తున్నారు. రెండు వేర్వేరు వాహనాల్లో బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు తరలిస్తున్నారు. ఎమ్మెల్యేలు, నేతలు ఉన్న ఓ వాహనాన్ని కేశంపేట వైపు తరలిస్తున్నారు. మరో వాహనాన్ని షాద్‌నగర్ వైపుగా తరలిస్తున్నారు. నేతలను ఎక్కడికి తరలిస్తున్నారనే విషయం మాత్రం తెలియరాలేదు. అయితే, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని విడుదల చేయడంపై బీఆర్‌ఎస్ నేతలు అభ్యంతరం తెలిపారు. గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బీఆర్‌ఎస్ డిమాండ్ చేశారు. అరెస్టు చేయకపోతే కోర్టు వెళ్తామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసంపై ఎమ్మెల్యే గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యక్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. కౌశిక్‌రెడ్డి ఇంటిపై కోడి గుడ్లు, టమాటాలు విసిరేశారు. అక్కడే ఉన్న బీఆర్‌ఎస్ కార్యకర్తలపై కుర్చీలతో దాడికి దిగారు. ఇంటి అద్దాలను ధ్వంసం చేశారు. కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి వచ్చిన గాంధీని పోలీసులు వారిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. అయితే, దాడిని నిరసిస్తూ బీఆర్‌ఎస్ సీపీ ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగింది. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని హరీశ్ రావు సహా బీఆర్‌ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. దాడిని ప్రోత్సహించిన సీఐ, ఏసీపీలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు బలవంతంగా అరెస్టులకు



దిగారు. బీఆర్‌ఎస్ నేతలను ఈడ్చుకుంటూ వాహనాల్లో పడేశారు. ఈ క్రమంలో హరీశ్‌రావును పోలీసులు లాక్కువెళ్లేందుకు ప్రయత్నించగా హరీశ్‌రావు కిందపడిపోయారు. ఈ క్రమంలో ఆయన చేతికి గాయమైనట్లు తెలుస్తున్నది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## వరద బురద శుభ్రంలో ఫైరింజన్ల ఉపయోగం భేష్

మొదటి పేజీ తరువాయి...

ఎం.టి. కృష్ణబాబుతో భేటీ అయింది. ఈ సందర్భంగా కేంద్ర వైద్య బృందంలోని వైద్యలు తాము క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అంశాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్యశాఖ చేపడుతున్న చర్యలు, అవలంభిస్తున్నవిధానాలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పింది. వదర ప్రభావిత ప్రాంతాల్లో బురదలో కూరుకుపోయిన ప్రాంతాలన్ను ÷రిరజన్లు ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయడం చూసి కేంద్ర బృందం ఆశ్చర్యపోయింది. ఇది ఒక వినూత్నమైన అద్భుతమైన ఆలోచన అని రాష్ట్ర ప్రభుత్వాన్నిప్రశంసించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటు రోగాలు ప్రబలకుండా ప్రస్తుతం చేపడుతున్న పద్ధతకుకు అదనంగా మరికొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేంద్ర వైద్య బృందం సూచించింది. ఈ బృందంలో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోలో సంస్థలో ఎంటమాలజీ విభాగ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ చంద్ర, మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ ఎం.రాజేందప్రసాద్, డాక్ర్ స్మితా సింఘాల్, డాక్టర్ సత్యనారాయణన్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ వరుణ్ వి.గైకీలున్నారు

## సీఎం చంద్రబాబుతో ఉత్తమ్ దంపతుల భేటీ

మొదటి పేజీ తరువాయి...

ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. గురువారం విజయవాడకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెళ్లారు. ఈ తరుణంలోనే.. ఏపీ సీఎం చంద్రబాబు తో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడుతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం మర్యాద పూర్వకమైనది అని చెబుతున్నారు. కానీ వాస్తవం అది కాదని సమాచారం. తన చిన్న నాటి మిత్రుడిని పరామర్శించేందుకు విజయవాడకు తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ..దంపతులు వెళ్లారని సమాచారం . ఈ క్రమంలోనే ఇరువురి పలు అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఇరు రాష్ట్రాల్లో వరద ప్రభావంపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో తెలంగాణ నీటిపారుదల అంశాలు, , ఇరు రాష్ట్రాల్లో్ర వరద ప్రభావంపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది.ఇంకా ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాల గురించి చర్చించినట్లు సమాచారం.

## సీఎం చంద్రబాబుతో కేంద్ర బృందం భేటీ

మొదటి పేజీ తరువాయి...

ఎన్యూమరేషన్ గురించి సీఎంకు వివరించింది. ప్రాథమికంగా రూ. 6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపింది. ఏపీలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాలను కోరారు. పంట నష్టంతో పాటు భారీగా ఆస్తి నష్టం జరిగిందనే విషయాన్ని కేంద్ర బృందాలకు సీఎం వివరించారు.

## తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

మొదటి పేజీ తరువాయి...

చేశారు. నిరుద్యోగులను మోసం చేయటమే కాంగ్రెస్ ప్రజాపాలన అని విమర్శించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్టుకోవటమే ప్రజాపాలన అని అన్నారు. విదేశాల్లో భారతదేశంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. టెర్రరిస్టులతో రాహుల్ గాంధీకి సంబంధాలు న్నాయని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ బీజేపీ కంట్రోల్‌లో ఉంటే 500 ఎంపీ సీట్లు గెలుచుకునేవాళ్ళమని తెలిపారు. సిక్కులను ఊచకోత కోసిందే రాహుల్ గాంధీ కుటుంబం అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

## ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు

మొదటి పేజీ తరువాయి...

కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటు చేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు. రాజధానిలో రైతుల భాగస్వామ్యంతో వారికి ఎలా లబ్ది చేకూర్చామో అదే తరహా విధానాన్ని ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులోను అవలంభించాలన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఏడు క్లస్టర్లను పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈకి క్రెడిట్ గ్యారెంటీ కింద రూ.100 కోట్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు.



## నింగికేగిన మరో రాజకీయ ధృవతార

మొదటి పేజీ తరువాయి...

మృతితో భారత రాజకీయాల్లో ఓ ధృవతార నింగికేగింది. ఆయన మృతికి ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, సిపిఎం పొలిట్ బ్యూరో సమా పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 32 ఏళ్లుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగు తున్న ఏచూరి 2015లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2005 - 2017 వరకు బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామరావు. 1952 ఆగస్టు 12 చెన్నైలో వైదేహి బ్రాహ్మణులైన సర్వేశ్వర సోమయాజులు ఏచూరి,కల్పకం దంపతులకు జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజులు ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజినీర్‌గా పని చేశారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారిగా ఉండేవారు. ఏచూరి బాల్యం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది. భాగ్యనగరంలోని అల్ సెయింట్స్ హైస్కూల్లో ఆయన మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్‌లో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అనంతరం అక్కడే పీహెచ్డీ కోర్సులో చేరారు. అయితే అప్పటికే దేశవ్యాప్తంగా ఎమ్జ్గ÷న్సీ విధించడం.. ఏచూరీని అరెస్ట్ చేయడంతో పీహెచ్‌డీని కొనసాగించలేకపోయారు. సీతారం ఏచూరి రెండు వివాహాలు చేసుకున్నారు. ఆయన మొదటి భార్య ఇంద్రాణి మజుందార్ కాగా.. జర్నలిస్టు సీమా చిత్తీ రెండో భార్య. ఏచూరి రెండో భార్య సీమా చిస్తీ జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఒకసారి చెప్పారు. మొదటి భార్యకి ఒక కుమార్తె, కుమారుడు సంతానం ఉండేది. అయితే కుమారుడు ఆశిష్.. 2021 ఏప్రిల్ 22న కొవిడ్‌తో మరణించారు. తప్పు జరిగితే సహించలేని మనస్థత్వం ఏచూరిది. అందుకే చిన్నప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలనే కుతూహలం ఉండేది. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఎస్ఐ నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఎంలో చేరారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ బాధితుల్లో ఏచూరీ కూడా ఒకరు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్‌యూ విద్యార్థి సమాఖ్యకు ఏచూరి మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్షాలకు కంచుకోటగా మార్చారు. అనంతరం ఎస్ఎఫ్ఎస్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1990లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, 2005లో వెస్ట్ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేరళ విప్లవ సూర్యుడు వీఎస్ అచ్యుతానందన్‌కి ఏచూరి అత్యంత సన్నిహితుడు. ప్రజా సమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడం లో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలకంగా వ్యవహరించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ముఖ్య భూమిక పోషించారు.

## సీతారాం ఏచూరికి అంత్యక్రియలు లేవు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): రాజకీయ నేత, సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరికి అంత్యక్రియలు నిర్వహించరని పార్టీ తెలిపింది. ఆయన భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన తరవాత బాడీని ఎయిమ్స్‌కు అందచేస్తారు. ఆయనకు అంత్యక్రియలు నిర్వహించటం లేదని కుటుంబ సభ్యులు కూడా తెలిపారు. ఆయన బతికి ఉన్నప్పుడే.. తాను చనిపోతే.. తన పార్థీవదేహాన్ని వైద్య పరీక్షల కోసం.. వైద్య విద్యార్థుల రీసెర్చ్ కోసం ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. అందుకు తగ్గట్టుగానే ఇప్పుడు ఆయన పార్థీవదేహాన్ని ఢిల్లీలోని ఎయిమ్స్ మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు దానం చేయనున్నారు. మెడికల్ కాలేజీకి ఆయన పార్థీవదేహాన్ని అప్పగించే ముందు.. ఢిల్లీలోని తన ఇంట్లో నివాళులు అర్పించనున్నారు. ప్రముఖులు, కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నేతలు అనుచరులు. ఇప్పటికే చాలా మంది ప్రముఖులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఆయన నివాసంలో నివాళులు అర్పించిన తర్వాత.. ఆయనకు అంత్యక్రియలు నిర్వహించకుండా.. ఆ పార్థీవదేహాన్ని ఢిల్లీ ఎయిమ్స్ మెడికల్ కాలేజీకి కుటుంబ సభ్యులు అప్పగిస్తారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

మొదటి పేజీ తరువాయి...

న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలకు గాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారంఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## 17న ప్రజాపాలన దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ విమోచన దినం..సందర్భంగా ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు. ప్రజా పాలన దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## విపక్షానికే పీఏసీ ఛైర్మన్ పదవి

### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ చివరి రోజు భారాస సభ్యుల సంఖ్యను ప్రకటించారు.. 38 మంది అని ప్రకటించినప్పుడు ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. 2019 నుంచి అక్బరుద్దీన్ పీఏసీ ఛైర్మన్‌గా ఎలా ఉంటారు? కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే ఎంఐఎంకు పీఏసీ ఛైర్మన్ పదవి ఎలా ఇచ్చారు? బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు సీట్లు ఇవ్వొద్దా?బతకడానికి వచ్చినోళ్లు అంటూ కౌశిక్ చేసిన వ్యాఖ్యలు సరికాదు. పార్టీ ఫిరాయింపులపై చట్టం కఠినంగా ఉంటే మంచిదే. కోర్టు తీర్పులు మాకే మేలు చేస్తాయని సీఎం రేవంత్ అన్నారు.

## రాజకీయ సంక్షోభం వేళ.. బంగ్లాకు రష్యా హెచ్చరిక

ఢాకా, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): రాజకీయ సంక్షోభంతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్‌కు రష్యా హెచ్చరికలు జారీ చేసింది. రాజకీయ గొడవలు పక్కనపెట్టి ముందు మా అప్పు సంగతి తేల్చండి అని నిలదీసింది. రూప్పూర్ క్షిపణి ప్లాంట్ కోసం మార్చి 2022 నుంచి మార్చి 2024 మధ్యలో బంగ్లాదేశ్ రష్యా నుంచి 12.65 బిలియన్ డాలర్లు అప్పు తీసుకుంది. రష్యా ఈ అప్పుకు 4 శాతం వడ్డీ విధించింది. ఆలస్య రుసుము 2.4 శాతం విధించింది. మార్చి 2022 నుంచి 2024 వరకు బంగ్లాదేశ్ రష్యాకు కట్టాల్సిన బాకీలు 480 మిలియన్ డాలర్లు. ఈ ఏడాది మార్చి నుంచి సెప్టెంబర్ వరకు ఆ వడ్డీ రేటు 150 మిలియన్ డాలర్లు ఇంకా మిగిలుంది. సెప్టెంబర్ 15 నాటికి బంగ్లాదేశ్ రష్యాకు కట్టాల్సిన వడ్డీ 630 మిలియన్ డాలర్లు. రాజకీయ సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో ఎక్కడ తమ నుంచి తీసుకున్న అప్పు ఎగ్గొడుతుందో అని రష్యా ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. సెప్టెంబర్ 15 లోగా మొత్తం వడ్డీని డాలర్ల రూపంలో కానీ చైనీస్ యువాన్ కరెన్సీ రూపంలో కానీ కట్టాలని ఆదేశాలు జారీ చేసింది. రష్యా నుంచి అప్పు చేసిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఇండియాలో కూర్చుంది. దాంతో ఈ భారం తాత్కాలిక బాధ్యతలు తీసుకున్న మహ్మద్ యూనస్ మెడకు చుట్టుకుంది. అసలు రష్యా ద్వారా షేక్ హసీనా చేసుకున్న ఒప్పందాలు కూడా యూనస్‌కు తెలీవు. ఆమెతో చర్చలు జరుపుదాం అంటే ఎప్పుడెప్పుడు యూకే నుంచి అనుమతి వస్తుందా ఎప్పుడెప్పుడు భారత్ నుంచి చెక్కేద్దామా అని హసీనా వేచి చూస్తోంది. దాంతో యూనస్ రష్యాను ఓ రిక్వెస్ట్ చేసారు. బంగ్లాదేశ్ రష్యాను అప్పుగా తీసుకున్న అసలు మొత్తం చెల్లింపులను 2027 మార్చి నుండి 2029 మార్చి వరకు రెండు సంవత్సరాలు వాయిదా వేయాలని అభ్యర్థించారు. ఇందుకు రష్యా చచ్చినా ఒప్పుకోలేదు. దాంతో బంగ్లాదేశ్ 2027 మార్చిలోనే నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం అసలు మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

### అదానీకి రుణపడి ఉన్న బంగ్లా

రష్యకే కాదు.. భారతీయ బిలియనేర్ గౌతమ్ అదానీకి చెందిన అదానీ సంస్థలకు కూడా బంగ్లాదేశ్ రుణ పడి ఉంది. అదానీ సంస్థలకు బంగ్లా 800 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంది. భారత్‌లోని గోడ్డా పవర్ ప్లాంట్ నుంచి విద్యుత్ కొనుగోలు కోసం బంగ్లాదేశ్ అదానీ సంస్థ నుంచి అప్పు తీసుకుంది. భారత్‌లోని 63 శాతం విద్యుత్ ఎగుమతులు బంగ్లాదేశ్‌కే ఉన్నాయి. అటు అదానీ సంస్థకు చెల్లించలేక ఇటు రష్యాకు కట్టలేక బంగ్లా పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యిగా మారింది.

## సీజేఐ చంద్రచూడ్ నివాసంలో వినాయక పూజ

మొదటి పేజీ తరువాయి...

ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టేనని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తెలిపారు. ప్రశాంత్ తన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. ప్రైవేట్ మీట్ కోసం సిజెఐ చంద్రచూడ్ తన నివాసానికి మోదీని అనుమతించడం మంచిది కాదు అని, ఇలాంటి సమయంలో న్యాయవ్యవస్థపై ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని భూషణ్ పేర్కొన్నారు. సిజెఐ ఇంట్లో జరిగిన గణపతి పూజలో ప్రధాని మోడీ పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సిజెఐ ఇంటికి ప్రధాని వెళ్లడం ఎంత వరకు సరైందని నెటిజన్లు నిలదీస్తుండగా మరికొందరు సమర్థిస్తున్నారు. సిజెఐ ఇంట్లో ప్రధాని పూజలో పాల్గొనడం తప్పుడు సంకేతాలు ఎలా అవుతాయని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

## ఇన్నోవేషన్ తో వైశాలి ఫార్మా లిమిటెడ్ వృద్ధి



హైదరాబాద్ , సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): వాటాదారుల ఆమోదాలకు లోబడి స్టాక్ విభజనతో పాటు 1:1 నిష్పత్తిలో బోనస్ ఈక్విటీ షేర్లను జారీ చేయాలని వైశాలి ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు గత నెల 28న జరిగిన సమావేశంలో 1:5 స్టాక్ స్ప్లిట్ ను సిఫార్సు చేసిందని వైశాలి ఫార్మా లిమిటెడ్ ఛైర్మన్, ఎండీ అతుల్ వాసాని గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రూ.10 ముఖ విలువ కలిగిన 1 ఈక్విటీ షేరును రూ.2 ముఖ విలువ కలిగిన ఐదు ఈక్విటీ షేర్లుగా విభజించేందుకు కంపెనీ ఆమోదం తెలిపిందన్నారు.

## వినియోగదారులకు బజాజ్ వరద సాయం

BAJAJ | Allianz
General Insurance Co. Ltd.

మంచిర్యాల, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ, ఏపీల్లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి నష్టాన్ని కలిగించిన నేపథ్యంలో వరదల వల్ల నష్టపోయిన తమ వినియోగదారులకు బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సత్వర సహాయాన్ని ప్రకటించింది. ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సకాలంలో క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించనున్నట్టు, ఇందుకోసం టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ 18002097072 ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది.

## గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్.



సిరిసిల్ల, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సందర్శించారు. పీఈటీతో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ రోడ్డుపై విద్యార్థులు ఆందోళన చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈఓ రమేష్ కుమార్ గిరిజన సంక్షేమ విద్యాలయాన.

## గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి



బాలాపూర్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెనగారి లక్ష్మారెడ్డి అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం అల్మాస్గూడ లో శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవారు మల్లారెడ్డి, బోయపల్లీ గోవర్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆనందంగా ఆటపాటలతో వినాయకుని ఊరేగింపు సంకల్ప హాస్పిటల్ గణేష్ గంగ జాతర లా గణేష్ నిమజ్జనం ఆనందంగా ఆటపాటలతో కోలాట బృందం సంకల్ప హాస్పిటల్ గణేష్ విగ్రహాన్ని గురిగింపగా నిమర్జనం కు తీసుకెళ్లారు,స్థానిక తుడా రోడ్ లోని సంకల్ప హాస్పిటల్ డాక్టర్ బండ్ల సోమేశ్వర్ ఆధ్వర్యంలో వినాయక చవితి రోజు నుంచి ఐదు రోజులపాటు ఆనందోత్సవాలతో గణనాథునికి పూజల.**

*-తిరుపతి. సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):*

**రియల్ ఎస్టేటర్లుగా మారుతున్న రెవిన్యూ అధికారులు.? చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని మండలాల్లో రెవిన్యూ అధికారులు రియల్ ఎస్టేటర్లుగా మారుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అనేకచోట్ల రైతులకు సంబంధించిన సాయ భూములకు రెవిన్యూ అధికారులు చేతివాటాలు అధిక మొత్తములో రాబట్టుకొని ఒకరు భూమిని అనేక సబ్ డివిజన్ లో గా మార్చి అప్పటికప్పుడ.**

*-పలమనేరు, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):*

## సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ సమీక్ష:



విశాఖపట్నం, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కలెక్టరేట్లో కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేస్తూ అర్హులైన వారికి అందాలని విశాఖ ఎంపీ ఈ భరత్ సూచించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## 24 కోట్ల రూపాయలతో జేఎన్టీయూ నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం

- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): వనపర్తిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు త్వరలోనే నూతన భవనాల నిర్మాణాలను ప్రారంభిస్తామని, ప్రభుత్వం ఇట్టి నిర్మాణాలకు 24 కోట్ల రూపాయలను మంజూరు చేసి ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణ శివారులోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలలో ఏర్పాటు చేసుకున్న గణనాథునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వనపర్తి లోని జేఎన్టీయూ కాలేజీలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాలకు వచ్చిపోయేందుకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందువుతోందని తన దృష్టికి వచ్చిన వెంటనే ఆర్టిసి డిపో మేనేజర్ తో మాట్లాడి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యశీల రెడ్డి, శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### వాటర్ వర్క్స్ ఎండీని కలిసిన పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ భగాయత్ కాలనీవాసులతో కలిసి వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి గారిని కలిసి భూగర్భ డ్రైనేజీ సమస్యల గురించి చర్చించారు. రామంతాపూర్ భగాయత్ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కోరారు. రామంతాపూర్ లోని రామిరెడ్డి నగర్ నుంచి ఉప్పల్ నల్లచెరువు వరకు ఉన్న ట్రంక్ లైన్ ను సూపర్ సక్కర్ తో శుభ్రం చేయాలని కోరారు. త్వరలోనే పనులను చేపట్టనున్నట్టుగా అశోక్ రెడ్డి తెలిపారు. కాప్రా సర్కిల్ లోని కాలనీలలోకి జవహర్ నగర్ కార్పొరేషన్ కాలనీల లో నుంచి వచ్చే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ మూడు సమస్యలను అతి త్వరలోనే పరిష్కారం చేసేందుకు కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు అశోక్ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తావీడబోయిన గిరిబాబు, వల్లపు శ్రీకాంత్ యాదవ్, రామంతాపూర్ బగాయత్ బాలకృష్ణ నగర్ వాసులు నాగామల్లయ్య, వేణుగోపాల్ చారి, ఖాసీం, ముసిముకల సైదయ్య యాదవ్, నర్సింహా, రామకృష్ణ రెడ్డి, దేవయ్య పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణలో సెల్ఫోన్ దొంగలను పట్టుకున్న పోలీసులు



తూప్రాన్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): సెల్ఫోన్ పోయిందని గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూప్రాన్ బస్టాండ్ సమీపంలో పోలీస్ లు వాహనాల తనికి నిర్వహిస్తుండగా ఒక షిఫ్ట్ డిజైర్ కారులో నలుగురు వ్యక్తులు ఇద్దరు మైనర్లు, ఇద్దరు యువకులు కలిసి సెల్ ఫోన్ లు దొంగతనం చేద్దామని వస్తుండగా, పోలీస్ లు ఆగి ఉన్న కారును ఆపి విచారించగా వారు అనుమాస్పదంగా మాట్లాడటంతో వారిని పట్టుకొని సోదాలు నిర్వహించగా వారి వద్ద నుండి 17సెల్ ఫోన్ లు, 5వేల రూపాయల నగదు ఒకకారును తూప్రాన్ పోలీసులు స్వాధీనపరచుకున్నారు. 17 సెల్ఫోన్లను సామూహికంగా దొంగతనం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈవ్యక్తులను కోర్టుకి హాజరు పరచడం జరిగిందని ఇందులో పరారీలో ప్రధాన నిందుతుడైన ప్రభు పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. దొంగతనం చేసిన సెల్ ఫోన్ లను ప్రధాన నిందుతుడు ప్రభు తీసుకొని కింద తెలిపిన నిందుతులకు సెల్ ఫోన్ లను దొంగతనం చేసినందుకు డబ్బులను ఇవ్వడం జరుగుతుందని పోలీసులు వివరించారు. నిందితులను గురువారం కోర్టులో హాజరు పరిచయమని తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఈడిగ రవి కుమార్ గౌడ్ తండ్రి శ్రీకాంత్ గౌడ్, వయస్సు 27, కులం గౌడ్, వృత్తి డ్రైవర్, ఏ, రైల్వే కోటర్స్ స్టేషన్ రోడ్, మండలం నంద్యాల జిల్లా సత్పాడి అరవిందు తండ్రి రమేష్, వయస్సు 20, కులం యస్ టి ఎరుకల, వృత్తి మేస్త్రి పని, ఎ పంపన్న గౌడ్ ఎమ్మిగనూర్ మండలం, కర్నూల్ జిల్లా ఇద్దరు బాలురు 13, మైనర్ లు కావడంతో పూర్తి తెలుపరాదని ఎస్ఐ శివానందం వివరించారు.

**జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..**

# బీసీ గురుకుల బాలికలకు ఉచిత వైద్యం



వెల్దుర్తి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): మహాత్మ జ్యోతి బాపులే నర్సాపూర్, వెల్దుర్తి గురుకుల పాఠశాల మరియు కళాశాలలో జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా గతవారం వైద్య శిబిరం నిర్వహించగా వైద్య సహాయం అత్యవసరమైన విద్యార్థులను కొంతమంది గుర్తించడం జరిగింది. ఆవిద్యార్థులను గురువారం రోజున సి.యం.ఆర్ హాస్పటల్ కండ్లకోయకి తీసుకెళ్లి నిపుణులైన వైద్యులచే ఉచితంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా భవిష్యత్తులో ఏఅనారోగ్య సమస్యలు తిరిగి పునరావృతం కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నిపుణులైన వైద్యులు తెలుపడం జరిగినది. జి.యం.ఆర్ నేషనల్ హైవే ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎప్పుడు అత్యవసర వైద్య సదుపాయం అవసరమైన మావంతు సహకారం అందిస్తామని తెలుపడం జరిగినది. ఈకార్యక్రమంలో జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, సిఎంఆర్ హాస్పిటల్స్, పిఆర్ఓ. దుర్గప్రసాద్ రెడ్డి, కోఆర్డినేటర్లు మధు, రాజ్ నారాయణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

**జిపిఏ సాధించిన..**

## బాల బాలికలకు స్కాలర్ షిప్ అందించిన జిల్లా విద్యా అధికారి..



తూప్రాన్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఏర్పాటు చేసిన విద్యా సమావేశంలో ఐశ్వ ఫౌండేషన్ వారు దత్తత తీసుకున్న జెడ్పి హెచ్ఎస్ బాయ్స్, గర్ల్స్ కు జెడ్పిహెచ్ఎస్ బ్రాహ్మణపల్లి పాఠశాలలో 10వ, 9వ తరగతి నుండి జిపిఏ సాధించిన 28 మంది బాల బాలికలకు ఉన్నత చదువుల కొరకు ఒకొక్కరికి 15000 రూపాయల చొప్పున స్కాలర్షిప్ జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. బాలబాలికలకు ఒకొక్కరికి 1లక్షతో కార్పొరేట్ కళాశాలలో చేర్పించినారు. జెడ్పిహెచ్ఎస్ బాలికలకు పాఠశాలకు 40 వేల రూపాయల విలువగల కంప్యూటర్, ప్రింటర్ ను ఐశ్వ ఫౌండేషన్ వారు ప్రధానం చేశారు. జిల్లా డీఈవో మాట్లాడుతూ విశ్వ ఫౌండేషన్ వారు చేయుచున్న సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగ ఉన్నాయి. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని పాఠశాలకు విస్తరించాలని ఐశ్వ ఫౌండేషన్ వారిని కోరినారు. ఈకార్యక్రమంలో ఐశ్వ ఫౌండేషన్ ఫౌండర్ హిమంతి, శిల్ప, మెదక్ జిల్లా ఇంచార్జి, ఎం.చంద్రారెడ్డి, ఎం.ఎం.ఓ.సత్యనారాయణ, హెచ్ఎం.సాయిరెడ్డి, బాలుర స్కూల్ హెచ్ఎం ఫ్లవరన్స్ ఇతర ఉపాధ్యాలు పాల్గొన్నారు.

## గురువారం చిన్నపిల్లల ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేట, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): సకాలంలో విధులకు హాజరై చిన్నపిల్లల కు వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం ఉదయం నారాయణపేటలోని పీడియాట్రిక్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విధులు నిర్వహించే డాక్టర్ లేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్.

## కళ్యాణపురి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పబ్బతి శేఖర్ రెడ్డి



చిలుకానగర్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): చిలుకా నగర్ డివిజన్ లోని వెస్ట్ కళ్యాణ్ పురి లో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు నరేష్ కుమార్ గౌడ్, మధు సుదన్ ముదిరాజ్, సుధాకర్, రాముగౌడ్, మధుబాబు ల ఆధ్వర్యంలో గణపతి పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పబ్బతి శేఖర్ రెడ్డి, కాలనీ నాయకులు పాల్గొన్నారు.



**గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం, సరబ్ బజార్ కు చెందిన అశోక్ ప్రసారి అనే వ్యక్తికి కిరాణా షాపులో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్ముతున్నారన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి 10,555/- రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి అశోక ప్రసారి పై కేసు నమొదు.**
**నారాయణపేట, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):**



**నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పగడి మారి గ్రామంలో గురువారం అంగన్వాడి సుప్రవేజర్ అంజమ్మ మూడు అంగన్వాడి సెంటర్లు ఒకే భవనంలోని ఉన్న సెంటర్ ను తనిఖీ చేసి ఉపాధ్యాయులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు.**

*-నారాయణపేట, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):*

## వరద బాధితులకు ఖమ్మం మిత్రులు..

### మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): ఖమ్మం వరద బాధితులకు అండగా ఖమ్మం మిత్రులు, సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేకరించిన నిత్యవసర సరుకులను గురువారం ఖమ్మం లో పంపిణీ చేశారు. ఖమ్మం కాల్వ ఒడ్డు ప్రాంతంలో నిర్వాసితులైన బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ కిట్లను శాసనమండలి సభ్యుడు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం చేతులమీదుగా అందజేశారు. వరదల కారణంగా నిరాశ్రయులైన విద్యార్థి అబ్బాస్ కు ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అన్వర్ పాష, సైదాం, ఖమ్మం మిత్రులు ఎం.నరసయ్య, సిహెచ్ వీరా రెడ్డి, కే వెంకటేశ్వర్లు, జయపాల్ రెడ్డి సురేష్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



కాప్రా, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ పరిధిలో ఎల్లారెడ్డి గూడా లో సాయిబాబా గుడి మండప నిర్వాహకులు అద్వర్యం లో వినాయక నిమర్జనం ఊరేగింపు లో పాల్గొన్న లిఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గారు, లింగంపల్లి రామకృష్ణ గార, నాగశేషు, పూర్ణ యాదవ్, రాకేష్ యాదవ్, విట్టల్ నాయక్, శ్రీధర్ రెడ్డిమల్ల రెడ్డి, బాబు, పవన్, నాగరాజ్ యాదవ్, సుధాకర్ యాదవ్, కే నాగరాజ్, టీ.సాయికుమార్ గౌడ్, జ్ఞేనశ్వర్ బాబు గౌడ్ సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను సన్మానించిన బాస్ నాయకులు...

**పలమనేరు, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం నాయకులు పార్టీ కార్యాలయంలో గురువారం కలసి సన్మానించారు. పలమనేరు నియోజకవర్గ బాస్ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సరస్వతి కేఫ్ యజమాని రూపేష్ ఎన్నిక కావడంతో ఆ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి సన్

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్



**బాలాపూర్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 12వ డివిజన్ లోని రంగనాయకుల కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ యాతం పవన్ కుమార్, నాయకులు సతీష్ గౌడ్, సతీష్, భాస్కర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ల విగ్రహాల నిమజ్జనానికి స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ వెంకట్ రెడ్డి..



**తూప్రాన్, సెప్టెంబర్, 12 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని పెద్దచెరువు కట్ట పైన గణేష్ విగ్రహాల నిమజ్జనానికి స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ వెంకటరెడ్డి. వీరితో పాటు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ జ్యోతికృష్ణ కలిసి పెద్ద చెరువును కలియ తిరిగినారు. గణేష్ విగ్రహాల నిమజ్జనంలో భాగంగా ఒక ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేయవలసిందిగా మున్సిపల్ పాలకవర్గాన్ని కోరడం జరిగింది. గణేష్ నిమజ్జనాలకు విచ్చేసిన ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ రంగకృష్ణ, ఎస్ఐ శివానందం, ఎమ్మార్వో విజయలక్ష్మి, కమిషనర్ కాజా మొహీనుద్దీన్, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, పలెర్ల రవీంద్ర గుప్తా, శ్రీశైలం గౌడ్, మేనేజర్ రఘువరన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిరాజ్ సంఘం వినాయకుడి నిమజ్జనం వేడుకలు



**మేడ్చల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామం ముదిరాజ్ సంఘంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన వేడుకలు ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన వేలం పాటలో లడ్డును యువ నాయకుడు నీరుడి శ్రీరామ్ రూ.15వేలకు దక్కించుకున్నాడు. అనంతరం ఏడుపాయలలోని వనదుర్గ భవాని మాత ఆలయంలో ప్రాంగణంలోని మంజీరా నదిలో నిమజ్జనం చేశారు.వన దుర్గ భవానీ మాతను దర్శించుకుని గ్రామస్తులందరు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్టు తెలిపారు. గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ పెద్దమ్మ దేవాలయం త్వరగా పూర్తి కావాలని కోరుకున్నట్టు తెలిపారు.

## రియల్ ఎస్టేటర్లకు అండగా రెవిన్యూ అధికారులు?

### కాసులకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారుల కక్కుర్తి

**పలమనేరు, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** నిఘా న్యూస్: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని మండలాల్లో రెవిన్యూ అధికారులు రియల్ ఎస్టేటర్లుగా మారుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందుకు బలమైన ఆధారాలు కూడా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అనేకచోట్ల రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములకు



**సీతారాం ఏచూరి మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామ సంతాపం ఒక మంచి మిత్రుడిన్ని కోల్పోయాను** విలువలు, సిద్ధాంతాల కలబోతనే ఏచూరి రాజకీయ జీవితం - మాజీ ఎంపీ నామ కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ(ఏం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఏచూరి కుటుంబ సభ్యులకు నా..

*-ఖమ్మం, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):*

# టైఫాయిడ్ జ్వరాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

### డాక్టర్.వి.మల్లికార్జున్



**తాండూరు, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** వర్షాకాలంలో దోమల కాటు వలన అనేక రోగాలు సంక్రమిస్తాయని డాక్టర్ వి.మల్లికార్జున్ వెల్లడించారు. దోమలు పుట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాల్మోనెల్ల టైఫి అనే బ్యాక్టీరియా వలన టైఫాయిడ్ జ్వరం వ్యాపిస్తుందని, ఇది వర్షాకాలంలోనే అధికంగా సంక్రమించడానికి ఆస్కారం ఉందని పేర్కొన్నారు. టైఫాయిడ్ జ్వర లక్షణాలు తెలిపారు. అధిక జ్వరం, జ్వరంలో హెచ్చుతగ్గులు అవుతుండడం, రక్తహీనత బారిన పడడం, కొందరికి వాంతులు విరేచనాలు కావడం, శరీరమంతా నొప్పులు గా ఉండడం, అలసటగా ఉండడం, ఆకలి లేకపోవడం, తదితర లక్షణాలు తెలిపారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే ప్రాథమిక దశలోనే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకొని, వైద్య సేవలు పొందాలన్నారు. టైఫాయిడ్ వ్యాధి అని నిర్ధారణ అయితే ప్రాథమిక వైద్యంలో భాగంగా యాంటీబయోటిక్ ఔషధాలతో టైఫాయిడ్ జ్వరాన్ని తగ్గించవచ్చు అని పేర్కొన్నారు. టైఫాయిడ్ వ్యాధి రావడానికి తదితర కారణాల గురించి వివరించారు. కలుషితమైన నీరు త్రాగడం, కలుషితమైన ఆహార పదార్థాలు తినడం, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వలన టైఫాయిడ్ జ్వరం వ్యాపించడానికి అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అధిక వయసుతో ఉన్నవారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి టైఫాయిడ్ జ్వరం త్వరితగతిన తగ్గకపోతే నగర ఆసుపత్రికి తరలించవలసి వస్తుందని గుర్తు చేశారు. వీరిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కావున వీరికి సకాలంలో వ్యాధి నయం కాకపోతే నగర ఆసుపత్రికి తరలించవలసిన పరిస్థితి దాపురిస్తుందని సూచించారు. టైఫాయిడ్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే తగు ప్రమాదకర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని వివరించారు. కాలేయ వాపు, గుండె కండరాల వాపు, రక్త పరిమాణం సరిపోకపోవడం, రక్త కణాల సంఖ్య తగ్గడం తద్వారా రక్తహీనతకు గురి కావడం, ఊపిరితిత్తులలో ద్రవం చేరడం (నిమోనియా కు గురి కావడం), పిత్తాశయం వాపు, కిడ్నీకి అనారోగ్య సమస్యలు ఏర్పడడం, తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని స్పష్టం చేశారు. కావున టైఫాయిడ్ జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదిస్తే ప్రాథమిక వైద్యం తోనే వ్యాధిని నయం చేయడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. వర్షాకాలంలో ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెల్లడించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పోషక విలువల ఆహారంతో పాటు, పండ్లు తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఆరోగ్య నియమావళి పాటిస్తే టైఫాయిడ్ జ్వరం దరి చేరదని స్పష్టంగా వివరించారు. ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని దేవి నర్సింగ్ హోమ్ లో అస్వస్థతకు గురై ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు.

# నవరాత్రులు మహా అన్నదానం

### కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ ఎడమ కంటి రవి



**డోర్నకల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** మండల ప్రజలు పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని సుభాష్ స్ట్రీట్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు గణేష్ పూజలు నిర్వహిస్తూ మహా అన్నదాన కార్యక్రమాన్ని 8 వ వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్. వ్యాపారవేత ఎడమ కంటి రవి సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.. మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ట్రీట్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి శ్రీనివాస్. వ్యాపారవేత్త రవి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మున్సిపల్ ప్రజలు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో వినాయకుడు దీవెనలతో చల్లగా ఉండాలని తొమ్మిది రోజు పాటు పూజలు నిర్వహించి నిమజ్జనం చేస్తామని ప్రతి సంవత్సరంల ఈ సంవత్సరం మహా బారి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రతి ఒక్కరు ఈ అన్నదాన కార్యక్రమంలో తీర్థప్రయోజనాలు స్వీకరించారని ఆ వినాయక గణపతి ప్రజలను చల్లగా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తేజావత్ సంధ్య రమేష్.. కౌన్సిలర్ అంకె పాక అరుణ మధు. మేకల రామారావు తుంగ రమేష్ రాకేష్ నందు వర్షిత్ గౌడ్ శ్రీధర్ సైదులు 108 ఐశ్వర్య చంద్రిక చందన శ్రీ ప్రణయ్ సాయి.

# విద్యార్థులకు వాతావరణం పై అవగాహన కార్యక్రమం

**పాకాల, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** సూర్యుని నుండి విడుదల అయ్యే ప్రమాదకరమైన అతినీల లోహిత కిరణాలను భూమి మీద పడకుండా లిలిఓజోన్లిలి పొర ఒక గొడుగు వలే రక్షణ ఇస్తున్నదని తిరుపతి జిల్లా పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు.గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు లిఓజోన్ డేలి పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ ,చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అధితిగా యమ్.ఈ.ఓ.బాబ్జి గారు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సూర్యుడు నుండి వచ్చే అతి ప్రమాదకరమైన కిరణాలు అతినీల లోహిత కిరణాలు.అవి నేరుగా భూమి మీద పడితే జీవుల పై చాలా ఉంటుందని అన్నారు. వాటి వల్ల మనుషులకు చర్మ సంభందించిన వ్యాధులు, ప్రమాదకరమైన కాన్సర్ వంటి రోగాలు వస్తాయని అన్నారు.ఈ కిరణాలు భూమి మీద పడకుండా ఓజోన్ పొర ఒక గొడుగు వలే కాపాడతా ఉందని అన్నారు.కానీ ప్రస్తుత కాలంలో వాతావరణ కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బ తినిందని పేర్కొన్నారు.అందుకే.మనం వాతావరణంను కాలుష్యం కాకుండా చూసుకోవాలని అన్నారు.దీని కోసం అందరూ చెట్లు నాటి కాలుష్యాన్ని తగ్గించి ఓజోన్ పొరను కాపాడుకోవాలని కోరారు.వాతావరణం లో ఇది ఇప్పటికీ చిన్నది అయిన ఇతర వాటికి కన్నా అధిక సాంద్రత కలిగి ఉంటుందని ,అందుకే మనకు ఒక గొడుగు లాగా రక్షణ ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ,ఉపాధ్యాయులు జయచంద్ర, కొండయ్య, ధర్మేంద్ర, నాగేంద్ర,భాగ్య లక్ష్మీ పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కక్కిరేణి చేతన హరీష్



### ● ఉప్పల్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్

**ఉప్పల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమం కుషాయిగూడలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ సభ్యత్వ నమోదు స్వీకరించారు. ఉప్పల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు చాలా ఉధృతంగా కొనసాగుతుందని మల్కాజ్గిరి పార్లమెంటులో సభ్యత్వ నమోదు పెద్దఎత్తున చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవసాని బాలచందర్, గోపాల్ గౌడ్, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, బానోతు రమేష్ నాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా వెంకటరెడ్డి, సాదినేని గీత, కొండేరు స్రవంతి, సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

### ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని పెబ్బేరు నుండి బునియాదిపురం గ్రామం వైపు వెళుతున్న అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.గురువారం తెల్లవారుజామున 3గంటలకు కానిస్టేబుల్ వెంకట్రాములు,కర్నాకర్ గౌడ్ పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా, పెబ్బేరు నుంచి బునియాదిపురం వైపు ట్రాక్టర్ ఇసుకతో వెళుతుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించినట్లు తెలిపారు.విచారించగా ట్రాక్టర్లు పుట్ట నాగరాజు తండ్రి పెద్ద బీసన్న, పుట్ట శివ తండ్రి పరమన్న,మండ్ల చంద్రయ్య తండ్రి మొగులన్న పై ముగ్గురికి సంబంధించిన మూడు ఇసుక ట్రాక్టర్లను రాంపురం గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు.వీరు ఊక చెట్టు వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.



మధిర రాజకీయాలకు కోట దంపతులు గుడ్ బై వ్యక్తిగత కారణాలతోని ప్రత్యక్ష రాజకీయాలకు దూరం కోట వెంకటకృష్ణ విజయ శాంతి దంపతులు మండల పరిధి దెందుకూరు గ్రామంలో సంచలన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వ్యక్తిగత కారణాలతో రాజకీయాలకు దూరంగా ఉండాలని దెందుకూరు సొసైటీ చైర్మన్, దెందుకూరు తాజా మాజీ సర్పంచ్ కోట వెంకటకృష్ణ, విజయశాంతి దంపతులు గురువారం సంచలనం.

*-మధిర, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):*

## సీటు బెల్టు ధరించిన గణనాథుడు

### నిబంధనలు పాటిస్తూ గణేష్ నిమజ్జనం చేసిన ట్రాఫిక్ ఈ లక్ష్మి మాధవి



**ఉప్పల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించేందుకు రాచకొండ పోలీసులు ఇంట్రెస్టింగ్ ఫొటోను షేర్ చేశారు. ఉప్పల్ పీఎస్ లో ఏర్పాటు చేసిన గణనాథుడిని నిమజ్జనం చేసేందుకు ట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి కారులో తీసుకెళ్లారు. ఆమె తాను సీటు బెల్ట్ ధరించడంతో పాటు వినాయకుడికి కూడా బెల్టు పెట్టడం విశేషం. అంతటి గణపయ్యనే సేఫ్టీ కోసం సీటు బెల్టు ధరించినప్పుడు మనమెందుకు అలా చేయకూడదు అని పోలీసులు ట్వీట్ చేశారు.




**15న మహా ధర్నా:** అఖిలపక్ష నేతలు స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15వ తేదీన గాజువాక సమీపంలో కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు విశాఖ ఉక్కు అఖిలపక్ష నేతలు పేర్కొన్నారు. గురువారం విశాఖలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కును నిర్వీర్యం చేసేలా ప్రవర్తిస్తున్నాయన్నారు. విశాఖ ఉక్కు కోసం ప్రాణాలైనా వదులుతామని పేర్కొన్నారు.

*-విశాఖపట్నం, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):*

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన గణనాధునికి ఘనంగా నిమజ్జనం




**ఉప్పల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ప్రతిష్ఠించిన గన్నా తునికి ఐదు రోజులుగా ఘనంగా పూజలు నిర్వహించారు. ఐదు రోజులపాటు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గురువారం ఉదయం వినాయకుని పూజ అనంతరం ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ కలిసి బీబీనగర్ చెరువు నందు నిమజ్జనం చేయడం జరిగింది. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగవత ఉద్భవ దినం పోతన జయంతి



**పాలకుర్తి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** పోతన అస్థిత్వ చిహ్నాలైన చారిత్రక ఆధారాలను కాపాడుకుంటూ ఆయన కావ్యాలు, జీవన వైవిధ్యం ద్వారా అందించిన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలన్నారు చరిత్ర పరిశోధకులు, ఆధ్యాత్మిక వేత్త కె.వి.జి.కృష్ణమాచార్య. పోతన సాహిత్య కళా వేదిక, పోతన గ్రంథాలయం ఆధ్వర్యంలో బమ్మెర గ్రామంలోని పోతన స్మారక మందిరంల.

## బిజెపి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం



**మోత్కూరు, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** మోత్కూరు బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం కూరాకుల వెంకన్న,బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య ప్రారంభించారు.ప్రతి బూత్ లో 200 సభ్యత్వాలు తక్కువ కాకుండా ఇంటింటికి తిరిగి ఆన్ లైన్ లో నమోదు చేయించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్త, పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, కందుకూరి ప్రకాష్, ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ, ఎడ్ల రాము, నిలికొండ మత్స్యగిరి, పురుగుల కృష్ణ, గొడుగు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని దర్శించుకున్న ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్



**మేడ్చల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయకుని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయకుడి నిమర్జనం వేడుకలను ప్రతి ఒక్కరు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆటో యూనియన్ మేడ్చల్ మున్సిపాలిటీ ఎర్ర విజయరావ్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి




**మల్లాపూర్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సిద్ది వినాయక యూత్ అసోసియేషన్ మల్లాపూర్ గోకుల్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్, కిట్టు, చర్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## ఏచూరి మృతిపట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సంతాపం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** సిపిఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతిపట్ల సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని ప్రకటించారు.విద్యావేత్తగా ఉన్న ఏచూరి సిపిఎం పార్టీలో చేరి క్రియాశీలంగా నిలిచారని,అనేక ప్రజా, కార్మికోద్యమాలను నాయకత్వం వహించారని,దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సిపిఎం, అనుబంధ ప్రజా సంఘాల్లో ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశ నాయకుడిగా ఎదిగాడని అన్నారు. బలమైన రాజకీయ నాయకున్ని దేశం కోల్పోయిందని, ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టలి చాకచక్యంగా వ్యవహరించి అరెస్టు చేసిన ఎస్.ఐ ప్రసన్న కుమార్





**పాలకుర్తి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామ శివారు వ్యవసాయ పంట పొలాల్లో పేకాట ఆడుతున్న వారిని గురువారం పాలకుర్తి పోలీసులు అరెస్ట్ చేశారు, పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో పాలకుర్తి ఎస్.ఐ సాయి ప్రసన్న కుమార్ తన సిబ్బంది తో కలిసి వెళ్లి చాకచక్యంగా వ్యవరించి పేకాట.

# పట్టణ కాంగ్రెస్ నాయకులు సహాయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ బాధితుల కుటుంబాలకు అండగా ఉంటారు
- బాధితులకు ఎంత చేసినా తక్కువే కాంగ్రెస్ నాయకులు మాద శ్రీనివాస్



**సీరోల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** ఆకేరు ప్రవాహానికి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు మండలం లోని దుబ్బగడ్డ తండ, మోదుగుగడ్డ తండాల లో, 110 మంది వరద బాధితులకు బియ్యం నిత్యావసర సరుకులు, కూరగాయలు బట్టలు గురువారం డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ వాంగుడోత్ వీరన్న, డోర్నకల్ పట్టణ అధ్యక్షులు కాలా సుమేర్ చంద్ జైన్,మాదా శ్రీనివాస్ మాట్లాడుతూ.. అకేరు వరదలో సర్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ తరుపున విరాళాలు సేకరించి ఐదు కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కురగాయలు, బట్టలు, దుప్పట్లను అందజేశామన్నారు వరదలో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని త్వరలోనే బాధితులకు నష్టపరిహారంఅందుతుందన్నారు.సర్వం కోల్పోయిన బాధితులకు మనోధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు వారికి ఎంత సహాయం చేసినా తక్కువే అన్నారు విపత్కరణ పరిస్థితిలో బాధితులు ధైర్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, డోర్నకల్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, కాలా రవీందర్ రెడ్డి, తాళ్లూరి హనుమ, ఫరీద్, బోడ రమేష్, మాజీ ఎంపీటీసీ బద్రునాయక్, తాళ్లూరి శరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును కాపాడుకుందాం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్, ...
ప్రభుత్వమే సంక్షేమ పథకాలను అందివ్వాలి..?
కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు..?
ఈనెల 18న కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి.



**సిద్దిపేట, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** తెలంగాణ భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర ప్రైవేట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కార్మికుల సంక్షేమ పథకాలను దారిమళ్లించే నిర్ణయాన్ని ఉపసమ్మరించుకోవాలని కోరుతూ ఈనెల18న సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, కార్మిక సంక్షేమ వెల్ఫేర్ బోర్డు కమిటి జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అందించవలసిన పలు రకాల ప్రమాద సంక్షేమ పథకాలను అందించకుండా దారిమళ్లించుటకు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వార అప్పగించి చేతులు దులుపుకొనే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని సిద్దిపేట జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందివ్వాలని కోరుతూ, గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘటిత అసంఘటిత కార్మికులకు ప్రమాదవ షత్తు జరుగుతున్న సంఘటనలు, ప్రమాద, సహజ మరణ, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను దూరమైతై కార్మికుల పరిస్థితి అధోగతేనని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయ చర్యలనుండి తప్పుకొని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగిస్తే కార్మికులకు అన్యాయం జరుగుతుందని సిద్దిపేట జిల్లా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్, కొండపాక మండల సిఐటియు కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని అన్నారు.ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు తక్షణ సహాయం అందివ్వాలని కోరుతూ ఈ నెల 18న సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను కార్మికులు సంఘటితంగా పాల్గొని జయప్రదం చేయాలని కొరినారు. తెలంగాణ రాష్ట్రంలో 2009 నుండి వెల్ఫేర్ బోర్డు ద్వారా 11 రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రస్తుతం ప్రమాద మరణానికి రూ.6,30,000లు సహజ మరణానికి రూ.1,30,000లు వివాహ,ప్రస్తూతి కానుకగా రూ. 30,000ల చొప్పున తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఈ పథకాలను భవన నిర్మాణ కార్మికులకు కొంత మేర ఆర్థిక రక్షణగా ఉండేది అన్నారు.ఢిల్లీ పంజాబ్ హర్యానా తమిళనాడు కేరళ కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాలలో భవనిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్న పెన్షన్, పిల్లలకు స్కాలర్ షిప్, సొంత గృహవసతి వంటి పథకాలు అమలు చేస్తున్న, మన రాష్ట్ర ప్రభుత్వం నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం గాని ఉన్న సంక్షేమ పథకాలకు నిధులు పెంచడం గాని సకాలంలో ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. కార్మిక సంక్షేమ సంఘాల ద్వార ఏర్పడిన బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులందరినీ రెన్యువల్ చేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందుతుందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అమలు చేస్తున్న శాశ్వతంగా వైకల్యం చెందినవారికి రూ.5లక్షలు పాక్షిక అంగవైకల్యం వారికి రూ.4 లక్షలు ఈ సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకోవాలని చూస్తుందని మండిపడ్డారు. ఆగస్టు 21న ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లకు ఆహ్వానించిందని ఆసమయంలో వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీకి సమాచారమే ఇవ్వలేదని అన్నారు. లేనిపోని అసత్య ప్రచారాలతో బోర్డు ఆమోదంతోనే టెండర్లను పిలుస్తున్నట్లు ప్రకటించిందని అన్నారు.ఈ నిర్ణయం వెల్ఫేర్ బోర్డు నిధులను బిల్డింగ్ కార్మికులకు కాకుండా చేసి, కార్మికుల పొట్టగొట్టే గద్దలకు వేసే చందనంగా ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టి పెద్దపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం కోసమే ప్రభుత్వం టెండర్లకు పిలుపునిస్తుందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం తన ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా కార్మికులకు రావలసిన పథకాలను దుబ్బార ఖర్చు చేసిందన్నారు. నేడు అదేతీరులో కాంగ్రెస్ పోతుందని అన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన, ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలల్లో అన్యాయం చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మెరుగు కిష్టయ్య, అమ్ముల సాయిలు, నాయకులు కొమురవెల్లి కనకయ్య, అమ్ముల యాదయ్య, ఉడుత చంద్రయ్య, పెరుగు మల్లేశం,అమ్ముల కనకయ్య, దొమ్మట ఎల్లయ్య, మేరుగు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకేరు ప్రవాహానికి బ్రిడ్జి కొట్టుకపోవటంతో పరిశీలన

### జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి



**డోర్నకల్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సాధ్యమని వర్గ ప్రవాహానికి సర్వం కోల్పోయిన బాధితులు ఆందోళన చెందకూడదని మనో ధైర్యంగా ఉండాలని వరదకు నష్టపోయిన ప్రతి బాధిత కుటుంబానికి రైతులకు కాంగ్రెస్ పార్టీ సర్వే నిర్వహించి సాయం అందజేస్తుందని మహబూబాబాద్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ములకలపల్లి గ్రామంలో అకేరు ఏరు పై జరుగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘురాం రెడ్డి, మాట్లాడుతూ. గత 40, సంవత్సరాల క్రితం ఖమ్మం మహబూబాబాద్,జిల్లాలకు రాకపోకలు లేకపోవడంతో టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న పరిస్థితి స్వర్గీయ కొండపల్లి దామోదర్ రెడ్డి, వివరించి బ్రిడ్జిని సాంక్షన్ చేర్పించారు అని గుర్తు చేశారు. బ్రిడ్జి నిర్మాణంలో ఉన్న సమయంలో ఎంతో మంది అడ్డుపడిన గాని దగ్గరుండి సమస్యలను పరిష్కరించుకుంటూ పనులు చేపించాలన్నారు ఆనాడు నిర్మించిన బ్రిడ్జి ఈనాటి వరకు చెక్కుచెదరలేదని కొండపల్లి దామోదర్ రెడ్డి జ్ఞాపకార్థంగా మిగిలిపోయిందని అన్నారు బ్రిడ్జి నిర్మాణానికి స్థలం కోసం సొంతంగా 40 సంవత్సరాల క్రితం 50 వేల రూపాయలతో భూమి కొనుగోలు చేసి పనులు చేయించారని ఆనాడు నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జి ఈనాటి ప్రజలకు ఉపయోగపడిందని అన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డిఎస్ జగదీష్. సోషల్ మీడియా మోహన్ ములకలపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చుక్కా రామయ్య ఫౌండేషన్ చేయూత



**పాలకుర్తి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన జోగు బద్రి (40) జిట్టబోయిన కొండమ్మ (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం నాడు చుక్కా రామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య ఉపాధ్యక్షులు చిక్కుడు రాములు సహకారంతో ఇరు కుటుంబాలను పరామర్శించి చెరో 25 కిలోల బియ్యాన్ని అదే గ్రామానికి.

# ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తాం







## అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం

### ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్షమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.గురువారం ఆయన కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత సుజాతనగర్ పరిధిలోని సింగ భూపాలెం చెరువుకట్టను పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు కట్ట కుంగిందని స్థానికులు తెలపగా.. ఎంపీ స్పందిస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. సత్వరమే మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ.. అండగా ఉంటానని అభయమిచ్చారు. ఆ తర్వాత దంతెలబోరు పరిధిలో కిన్నెరసాని వరద ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలను పరామర్శించారు. గంగాదేవి గుప్ప లో వరదలకు గల్లంతయిన జారే సాయికృష్ణ కుటుంబాన్ని ఓదార్చారు. ఆ తర్వాత పాల్వంచ, జగన్నాధపురంలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని.. సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని సూచించారు. కొత్తగూడెం లోని హనుమాన్ బస్తీ లో వినాయక మండపానికి వెళ్లి ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఇంకా పాల్వంచలోని గాంధీబొమ్మ సెంటర్, జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాల ప్రాంతం, కాంట్రాక్టర్స్ కాలనీల్లో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. ప్రజలంతా బాగుండాలని మొక్కుకున్నారు. కొత్తగూడెం లోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా బొగ్గు తవ్వకమప్పుడు కార్మికుల మాదిరిగా హెడ్ ల్యాంప్ టోపీని ధరించి, చమ్మాస్ చేతబట్టి వారితో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని ప్రకటించారు. కొత్తగూడెంలో ప్రముఖ ఆర్థో వైద్యులు విజయేందర్ రావు మృతి చెందగా ఎంపీ రఘురాం రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు, కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, కొప్పుల చంద్రశేఖర్, కొండా వెంకన్న, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, చీకోటి కార్తీక్, నూకల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల యూనియన్ ఎలక్షన్ లో ఇంత ఆలస్యం ఎందుకు...?

### గొర్రె మేకల వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం



**కరీంనగర్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, జిల్లా సహకార సంఘాల యూనియన్ ఎలక్షన్స్ త్వరగా నిర్వహించాలని కోరడం జరిగింది, గత ఏడు సంవత్సరాలుగా జిల్లాలో పాలకవర్గం లేనందున సహకార సంఘాల కొంటుబడినవి సహకార సంఘాల అభివృద్ధి కొరకై త్వరగా జిల్లా ఎలక్షన్ నిర్వహించాలని, అలాగే గ్రామాల్లో గత రెండు సంవత్సరాలుగా సహకార సంఘాల ఎలక్షన్ జరుగుతున్నవి, మొదటిగా జరుపుకున్న గ్రామాలకు ఇప్పటికే సంవత్సరంనారా కాలం గడిచినది కావున వారిని కూడా దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరలో జిల్లా యూనియన్ ఎలక్షన్స్ నిర్వహించాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ, నియోజకవర్గ అధ్యక్షులు సందబోయిన ప్రసాద్ యాదవ్, నగర కార్యదర్శి రధరపుకుమార్ యాదవ్, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.



రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు రావుల సుధాకర్ కురుమ గురువారం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి అధ్యక్షుడిగా అనేక విజయాలు సాధించాలని ఈ సందర్భంగా సుధాకర్ ఆకాంక్షించారు.
– హైదరాబాద్ సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):

## వలిగొండ ఎస్సైకు సన్మానం



**వలిగొండ, సెప్టెంబర్ 12(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ యుగంధర్ గౌడ్‌కు మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల గణేష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తెపు శేఖర్, నిమ్మల శేఖర్, మారబోయిన అంజయ్య, మారబోయిన పరుశురాం, గుర్రాల రాములు, పిట్టల కుమార్, బుంగమట్ల వెంకటేష్, మారబోయిన మత్స్యగిరి, నిమ్మల ప్రసాద్, చెవ్వ నాగరాజు, నిమ్మల సురేష్, నిమ్మల నవీన్, చెవ్వ శివ, బొల్లెబోయిన వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో పోషణ మాసం ఉత్సవాలు



**వలిగొండ, సెప్టెంబర్ 12(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వలిగొండ మండల టీచర్స్ అందరూ కూడా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సిడిపిఓ మేడం సమీరా మేడం హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపివో మాట్లాడుతూ ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్ తీసుకోవాలని బెల్లము అటుకులు మరమరాలు ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్డుతో పాటు సి విటమిన్ కూడా తీసుకున్నప్పుడే ఐరన్ అనేటువంటిది అబ్జర్వ్ అవుతుందని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పౌష్టికాహారంతో కూడుకున్నటువంటి ఫుడ్డు డిస్ప్లే చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్స్ నుంచి మెడికల్ ఆఫీసర్స్ మేడం ఇంకో మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత జ్యోతి మేడం హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం జానీ మియా, మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ధనమ్మ పారిజాత, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## ముంపు ప్రాంతాలలో కేంద్ర బృందం పర్యటన



**సెప్టెంబర్, 12(నిఘా న్యూస్):** పామర్రు నియోజకవర్గం తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ అధికారుల ప్రత్యేక బృందానికి, కృష్ణజిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీకి వరద వల్ల రైతుల పంట నష్టాన్ని దెబ్బతిన్న రోడ్లను,లంక గ్రామాలను గురించి ఛాయ చిత్రాలు చూపించి సవివరంగా తెలియజేసిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో పాటు రైతులు, వరద భాధితులు పాల్గొన్నారు.


# జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసిన ఏచూరి



- కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణానికి సిపిఎం జిల్లా కమిటీ నివాళి
- సిపిఎం కు పూడ్చలేని లోటు ఏచూరి మరణం
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

కడప, సెప్టెంబర్ 12(నిఘా న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యాలయంలో ఎర్రజెండాను జండాను అవనతం సిపిఎం జిల్లా కమిటీ తరపున చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి ఢిల్లీలోని ఎయిమ్స్ లో 23 రోజులుగా చికిత్స తీసుకుంటూ మరణించటం సిపిఎం కు పూర్చలేని లోటు ఏర్పడిందని ఆయన తెలిపారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మరణానికి సిపిఎం కడప జిల్లా కమిటీ ఘన నివాళి, లాల్ సలాములు, రెడ్ సెల్యూట్ తెలుపుతున్నది అన్నారు. మతతత్వాన్ని పార్లమెంటులో గీటుగా ఎదుర్కొన్న ఏచూరి, భారతదేశ ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర, సోషలిస్టు రాజ్యాంగాన్ని కాపాడటానికి ఆయన అహర్నిశలు కురిచేసారని వారు కొనియాడారు. భారతదేశంలో కార్పొరేట్ల దోపిడీకి సహకరిస్తున్న ప్రభుత్వాల విధానాలను చట్టసభల్లో మరియు బయట తూర్పాడబట్టి ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన మార్క్సిస్టు మేధావిగా గుర్తింపు పొందారని వారు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం కడప నగర కార్యదర్శి ఏ.రామ్మోహన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, కడప నగర కమిటీ సభ్యులు చంద్ర రెడ్డి, సిఐటియు నాయకులు స్టీఫెన్, నారాయణ రెడ్డి, ఎస్ఎఫ్ఐ




జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్, రవి, రామకృష్ణారెడ్డి, మాధవరెడ్డి, కుమారర్ స్వామి, రఘు తదితరులు సంతాప సభలో పాల్గొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా భారతదేశంలోని లౌకిక ప్రజాస్వామ్య పురోగమనాలకు కూడా తీరని లోటు. ఎమర్జెన్సీ భయాందోళనలను నిర్భయంగా ఎదుర్కొన్న విప్లవ విద్యార్థి నుంచి దేశమంతటా గౌరవించే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడి వరకు కామ్రేడ్ ఏచూరి జీవితం భారత రాజకీయాల్లో ప్రకాశవంతమైన అధ్యాయాలలో ఒకటి. అతను జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ ఎత్తుగడలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి సీపీఎంకు ఎప్పటికీ పూడ్చలేని లోటు. వ్యక్తిగతంగా ఇది చాలా బాధాకరమైన సందర్భం అన్నారు.

# సీతారాం ఏచూరికి ఘన నివాళులు

### భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టం



**వలిగొండ, సెప్టెంబరు 12(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి మరణం దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు శీలం స్వామి అన్నారు. మండల కేంద్రంలోని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు గత 40 సంవత్సరాల నుండి దేశ రాజకీయాల్లో విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని యువజన,కార్మిక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని దేశం ఒక సామాజిక వేత్తను కోల్పోయిందని అన్నారు రాజ్యసభ సభ్యులుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని ఆయన ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి,నాయకులు వేముల లక్ష్మయ్య,చింతల నర్సింహ,పోలేపాక గణేష్,బత్తుల వెంకటేశం,సీఐటీయూ పట్టణ నాయకులు సింగారపు వెంకటేశం, ఈతాప శ్రీనివాస్,మేకల మల్లేశం, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మైసోళ్ల నరేందర్,సాయికుమార్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రజలకు ఆదర్శంగా హిందూ సాంప్రదాయాలు

### చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని చంచల్ గూడ జైలు సూపరింటెంటెంట్ శివకుమార్ గౌడ్ అన్నారు. ఎర్రమంజిల్ లోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాలు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నవరాత్రులలో గురువారం ఆరవ రోజు సంధర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, ప్రతి ఒక్కరికి వారి స్వంత ఇష్టాలు ఉంటాయని, ఎవరి మతాన్ని, ఎవరి దైవాన్ని వారి పూజించే అవకాశం మన దేశ సంస్కృతి, ఆచార, సంప్రదాయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రవంతి, మీడియా కార్యదర్శి జయరాం, కొమటి రమేశ్ బాబు, కొన్నె దేవేందర్, వరికుప్పల గంగాధర్, జి. హరిప్రకాశ్, బత్తిని రాజేశ్, కొక్కుల ప్రశాంత్, డా. అన్నపూర్ణ, గీతానంద్, స్వప్నారెడ్డి, శివనాగరాజు, పాశిగంటి వంశీకృష్ణ, నాగేంద్ర, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### వినాయకుడి లడ్డు వేలం

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో లడ్డును వేలం నిర్వహించారు. సంస్థ సభ్యులు హోరాహోరీగా వేలంలో పాల్గొనగా చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ 16116 రూపాయలకు వేలం పాటలో లడ్డు దక్కించుకున్నారు.



మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావును కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నేతలు. మైనంపల్లి ని కలిసిన వారిలో సుధాకర్ శెట్టి తదితరులు ఉన్నారు.
– హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్)

## టీబీ క్యాంప్ విజయవంతం

### టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్



**రాజోలి, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** రాజోలి మండల పరిధిలోని పెద్ద తాండ్ర గ్రామము లో జరిగిన టిబి క్యాంప్ విజయవంతమైందని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ అధికారి జయప్రకాశ్ తెలిపారు. పెద్ద తాండ్ర పాడ్ సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు అందరూ కలసి 51 గళ్ళ డబ్బాలను తీసుకొని వచ్చారని వాటి వివరాలను నమోదు చేసి టి హబ్ వాహనం లో జిల్లా కేంద్రము నకు తరలించామని ఆయన చెప్పారు. ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలు నిర్వహించిన తరువాత ఒకవేళ గళ్ళ పరీక్ష లో టిబి నిర్ధారణ అయితే వారికి టిబి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో టిబి సూపర్ వైజర్ జయప్రకాశ్, గురుబాసయ్య, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఉద్యమ నేత



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన బహుజన ఉద్యమ నేత అలిగే జీవన్. వర్షాల కారణంగా ప్రజలకు విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్ లకు మెరుగైన వైద్యం అందించాలని సూపరిండెంట్ జీ.రమేష్ ని కోరడమైనది. సూపరిండెంట్ రమేష్ సానుకూలంగా స్పందించడం జరిగింది. పాము కాటు, కుక్క కాటుకు మందులు కూడ అందు బాటులో ఉన్నాయని, ప్రజలు ప్రభుత్వ సేవలు ఉపయోగించుకోవాలని అన్నారు. అలిగే జీవన్ మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించకుంటే ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనూర్ మండల కన్వీనర్ ఆర్. సంజీవ్, ఖేడ్ ప్రధాన కార్యదర్శి పోతుల గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వైద్యుడిని అరెస్టు చేసిన పోలీసులు






**కీసర, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోనిఒ దమ్మాయిగూడకు వెళ్ళే దారిలో డీ ఫార్మ చేసిన బండ సాయి వర్ధన్ రెడ్డి అనే వ్యక్తి ఏకంగా ఎంబీబీఎస్ వైద్యుడి అవతారమెత్తి వైనం. లతాశ్రీ మల్టీ స్పెషాలిటీ పేరుతో ఆసుపత్రిని ప్రారంభించి తనకు వచ్చీరాని వైద్యం చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడనీ పక్కా సమాచారంతో గురువారం రంగంలోకి దిగిన ఎస్ఓటీ పోలీసులు, డీఎంహెచ్ఓ ఇతర జిల్లా వైద్య అధికారులతో కలిసి నకిలీ వైద్యుడు సాయి వర్ధన్ రెడ్డి ఆటకట్టించారు. నకిలీ వైద్యుడు సాయి వర్దన్ రెడ్డిని అరెస్టు చేసి ఒక కారు, రూ.8,500 ల నగదు, స్టెతస్కోప్, రోగులకు సంబంధించిన ఫైల్స్ స్వాదీనం చేసుకుని నకిలీ వైద్యుడిని కీసర పోలీస్ స్టేషన్ పోలీసులకు అప్పగించడం జరిగింది.

# ముంపు ప్రాంతాల ప్రజలకు న్యాయం జరుగుతుంది

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**వేలేరుపాడు, సెప్టెంబర్ 12 (నిఘా న్యూస్):** పోలవరం నిర్వాసితుల కష్టాలు వర్ణనాతీతం అని తొందరలోనే మీ అందరి కష్టాలు తీరిపోతాయని పోలవరం నియోజక వర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. గురువారం నాడు వేలేరుపాడు మండలం లోని తీరుమలపురం, రేపక గోమ్ము, రుద్రంకోట, గ్రామాలలో పర్యటించారు. తిరుమలపురం గ్రామంలో స్థానిక అధికారులతో కలిసి గొదావరి వరద బాధితులకు 25కేజీల బియ్యం,కందిపప్పు,పంచదార, పామాయిల్, బంగళాదుంపలు, టమాటాలు, పచ్చిమిర్చి, దొండ, బెండ, వంకాయ వంటి కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. ముంపు ప్రాంతం ప్రజలు ఎమ్మెల్యే కి వారి ప్రధాన సమస్యలు అయిన ఆర్ అండ్ ఆర్ ఇళ్ల ప్యాకేజీ,18 సంవత్సరాలు నిండిన వారికి వ్యక్తిగత ప్యాకేజీ ఇవ్వాలని,ప్రతి ఏటా వరదల వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నామని మమల్ని త్వరగా తరలించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కోరారు. ఆయన బాధితులతో మాట్లాడుతూ మీరంతా నా కుటుంబ సభ్యులు. మీకు కష్టం వస్తె నాకు కూడా వచ్చినట్టే అని మొదటి సారి అసెంబ్లీకి వెళ్లినప్పుడు కూడా పోలవరం నిర్వాసితుల సమస్యలపైనే మాట్లాడను అని మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం ది అని అన్నారు. ఇలా తరచూ గొదావరి వరదలకు బియ్యం కూరగాయలు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఏం చేయడం లేదు అని తెలుపగా కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క అధికారి మీకు అందుబాటులో ఉంటారు. లేకపోతే మీ సమస్యలను డైరెక్ట్‌గా నా దృష్టికి తీసుకురండి అని అన్నారు. అందరితో కలిసి మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఏపీ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులు మన వేలేరుపాడు లోని ఏడు పంచాయితీలకు లక్ష రూపాయల చొప్పున ఏడు లక్షల కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, జనసేన మండల అధ్యక్షులు గణేశులా ఆదినారాయణ, ప్రధాన కార్యదర్సులు క్రాంతి, సంజయ్, సుధాకర్, మోహన్, శివరామ్, గుండుమోగులు సత్యనారాయణ, ఆర్డీఓ అద్దయ్య,పిడి డ్వామా రాము, ఏమర్వోలు చెల్లాన్నా దొర, సత్యనారాయణ, ఎస్సై రామారావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com